# కాంగ్రెస్, జనసేన పార్టీల మాటలు నమ్మొద్దు

- 60 ఏండ్లలో కాని పనులు 10 ఏండ్లలో చేసిచూపించాం
- ప్రగతికి పట్టం కట్టండి
- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కేపీహెచ్‌బీ కాలనీలో రోడ్ షోలో ఎమ్మెల్యే కృష్ణారావు

కేపీహెచ్‌బీ కాలనీ, నవంబర్ 24 : కాంగ్రెస్, జనసేన పార్టీల గారడి మాటలు నమ్మొద్దని.. 60 ఏండ్లలో చేయలేని పనులను పదేండ్లలో చేసి చూపించిన బీఆర్ఎస్ పార్టీని మరోసారి ఆదరించాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. శుక్రవారం బాలాజీనగర్ డివిజన్‌లోని టి-అంజయ్యనగర్, ప్రగతినగర్, ఆంజనేయనగర్, హబీబ్‌నగర్, కైత్లాపూర్, సేవాలాల్‌నగర్, కేపీహెచ్‌బీ కాలనీ 15వ ఫేజ్, కేపీహెచ్‌బీ కాలనీ 1, 2వ ఫేజ్‌లలో నిర్వహించిన మహాపాదయాత్రలో ఎమ్మెల్యే కృష్ణారావు, కార్పొరేటర్ శిరీషాబాబూరావు లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ నాయకత్వంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పదేండ్ల కాలంలో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిందని దేశంలో ఎక్కడా లేని విధంగా పేదలకు సంక్షేమ ఫలాలు అందించిందన్నారు. గత పాలకులు 60 ఏండ్లలో చేయలేని పనులను ప్రత్యేక రాష్ట్రంలో చేసి చూపించిన ఘనత సీఎం కేసీఆర్‌దన్నారు. ఎన్నికలప్పుడు రాజకీయాల కోసం మాయమాటలు చెబితే ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు.

**కూకట్‌పల్లి ఆదర్శవంతంగా అభివృద్ధి..**

పదేండ్ల కాలంలో కూకట్‌పల్లి ఆదర్శవంతంగా అభివృద్ధి చెందిందని ట్రాఫిక్ సమస్య పరిష్కారం కోసం ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌లు, తాగునీటి సమస్యను తీర్చేందుకు రిజర్వాయర్లు నిర్మించినట్లు తెలిపారు. కాలనీలు, బస్తీలలోని ఖాళీ స్థలాలన్నింటినీ పార్కులుగా, క్రీడా ప్రాంగణాలుగా అభివృద్ధి చేశానని.. డ్రైనేజీ వ్యవస్థను ఆధునీకరిస్తూ రోడ్లను బాగు చేసినట్లు తెలిపారు. బాలాజీనగర్ డివిజన్‌లోని రంగధాముని చెరువు, ముళ్లకత్వ చెరువులను ఆహ్లాదకరంగా సుందరీకరించినట్లు తెలిపారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్ లాంటి పథకాలతో పేదలందరికీ అండగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గం కోఆర్డినేటర్ సతీశ్ అరోరా, మాజీ కార్పొరేటర్ పగుడాల బాబూరావు, డివిజన్ అధ్యక్షుడు ప్రభాకర్‌గౌడ్, బీఆర్ఎస్ పార్టీ నేతలు, కార్యకర్తలున్నారు.

**రోడ్ షో అదుర్స్..**

కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చేపట్టిన రోడ్ షోకు ప్రజలనుంచి నీరాజనాలు అందాయి. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఓటర్లకు దండాలు పెడుతూ ముందుకు సాగగా మహిళలు మంగళహారతులతో స్వాగతాలు పలికారు. మీవెంటే మేమంతా అంటూ దీవెనలు ఇచ్చారు. యువకులు, మహిళలు బీఆర్ఎస్ జెండాలు పట్టుకుని నృత్యాలు చేస్తూ సందడి చేశారు. కాలనీలు, బస్తీలలో ప్రజలందరూ బీఆర్ఎస్‌కు మద్దతిస్తూ స్వాగతాలు పలికారు.



ఎమ్మెల్యే కృష్ణారావు రోడ్ షోలో బీఆర్ఎస్ నేతల సందడి

## బీఆర్ఎస్‌లోకి 500 మంది వైఎస్ఆర్‌టీపీ నాయకులు



కూకట్‌పల్లి నియోజకవర్గంలో బీఆర్ఎస్‌లోకి చేరికల పరంపర కొనసాగుతున్నది. తాజాగా మూసాపేట డివిజన్ పరిధిలో డివిజన్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మాధవరం కృష్ణారావు సమక్షంలో వైఎస్ఆర్‌టీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు సాయిగౌడ్ సుమారు 500మంది యువకులతో కారెక్కారు. వారందరికీ గులాబీ కండువాలు వేసి కృష్ణారావు పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

– మూసాపేట, నవంబర్24


ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న సందీప్‌రావు, కార్పొరేటర్ సబీహాబేగం

# మరోసారి కారు గుర్తుకే ఓటేద్దాం

కేపీహెచ్‌బీ కాలనీ, నవంబర్ 24 : మహానగరంలో ప్రజలందరూ కలిసిమెలిసి జీవించాలంటే మరోసారి కారు గుర్తుకు ఓటేయాలని కార్పొరేటర్ మందడి శ్రీనివాస్‌రావు కోరారు. శుక్రవారం ధర్మారెడ్డి కాలనీ ఫేజ్-2, ఎస్ఎస్ కాలనీ, వసంతనగర్ కాలనీ, సర్దార్‌పటేల్‌నగర్, భగత్‌సింగ్‌నగర్ ఫేజ్-1, సాయినగర్ కాలనీ, కాలనీ 6వ ఫేజ్‌లలో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేశారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నేతలున్నారు.

**బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపిద్దాం..**

బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాధవరం కృష్ణారావును భారీ మెజార్టీతో గెలిపిద్దామని కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ అన్నారు. శుక్రవారం బీఆర్ఎస్ గెలుపు కోసం వెంకట్రావ్‌నగర్, శేషాద్రినగర్, రామయ్యనగర్ లలో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు వాసుదేవారావు, సంతోష్, ప్రభాకర్, విష్ణు ఉన్నారు.

**కూకట్‌పల్లిలో ఎమ్మెల్యే మాధవరం గెలుపు పక్కా..**

బాలానగర్ : కూకట్‌పల్లిలో ఎమ్మెల్యే మాధవరం గెలుపు పక్కా అని ఓల్డ్‌బోయిన్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ అన్నారు. శుక్రవారం డివిజన్ పరిధిలోని హస్మత్‌పేట బడే మసీద్ వద్ద మైనార్టీలను కలిసి కరపత్రాలు అందించి కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎమ్మెల్యే కృష్ణారావు ఓల్డ్‌బోయిన్‌పల్లి డివిజన్‌కు చేసిన అభివృద్ధి పనులను వివరించి కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు మక్కల నర్సింగ్, సయ్యద్ ఎజాజ్, జహంగీర్, బుర్రి యాదగిరి, దండుగల అశోక్, శర్పు, బాబా, జలీల్‌ఖాన్, కార్యకర్తలు పాల్గొన్నారు.

**ఫతేనగర్‌లో..**

కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును అత్యధిక మెజార్టీతో గెలువడం ఖాయమని ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీశ్‌గౌడ్ అన్నారు. శుక్రవారం డివిజన్ పరిధిలోని ఫతేనగర్ శోభనకాలనీ సమీపంలోని అరబ్‌షా బాబా దర్గా వద్ద మైనార్టీలను కలిసి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

**బాలానగర్‌లో ..**

ఈ నెల 30న జరిగే శాసన సభ ఎన్నికలలో కారుగుర్తుకు ఓటు వేసి కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి మైనార్టీ ఓటర్లను కోరారు. శుక్రవారం డివిజన్ పరిధిలోని దిల్‌కుశ్‌నగర్‌లో మైనార్టీలతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**ఎమ్మెల్యే కృష్ణారావు రుణం తీర్చుకుంటాం..**

సొంతింటి కళను నెరవేర్చిన కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు తమ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు బాలానగర్ చిత్తారమ్మనగర్ డబుల్ బెడ్ రూం ఇండ్ల యజమానులు వెల్లడించారు. చిత్తారమ్మనగర్ డబుల్ ఇండ్ల సముదాయంలో లబ్ధిదారులు సమావేశం ఏర్పాటు చేసి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకే తమ మద్దతు తెలియజేస్తున్నట్లు తీర్మానం చేసినట్లు చిత్తారమ్మనగర్ డబుల్ ఇండ్ల లబ్ధిదారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు దర్శనం శాకయ్య తెలిపారు.

**సంక్షేమాన్ని చూసి ఆదరించండి ..**

అల్లాపూర్: సంక్షేమాన్ని చూసి ఆదింరిచండి, తొమ్మిన్నర ఏండ్లలో ప్రజలకు అందుబాటులో ఉంటూ నియోజవర్గాన్ని అభివృద్ధి పరిచిన ఘనత తన తండ్రి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుదేనని ఆయన తనయుడు మాధవరం కృష్ణారావు అన్నారు. శుక్రవారం తన తండ్రికి మద్దతుగా సందీప్‌రావు స్థానిక కార్పొరేటర్ సబీహాబేగంతో కలిసి డివిజన్ పరిధిలోని రామారావునగర్, గణేశ్‌నగర్‌లో బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు.

**మాధవరానికే ముస్లింల మద్దతు ..**

బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మాధవరం కృష్ణారావుకే తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని అల్లాపూర్ డివిజన్ ముస్లిం మైనార్టీ సోదరులు శుక్రవారం ఏకగ్రీవంగా తీర్మానించారు. కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా మైనార్టీ అధ్యక్షుడు మహమ్మద్ గౌసుద్దీన్, రహీమ్ తదితరులు పాల్గొన్నారు.

**పతి కోసం శ్రీమతి ఇంటింటి ప్రచారం..**

మూసాపేట: మూసాపేట డివిజన్ పరిధిలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సతీమణి లక్ష్మిబాయి డివిజన్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రజలకు బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టో కరపత్రాలను పంచుతూ ఓటు అభ్యర్థించారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సి.హెచ్ సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్ పాల్గొన్నారు.


కేపీహెచ్‌బీ కాలనీలో ఎన్నికల ప్రచారంలో కార్పొరేటర్ మందడి శ్రీనివాస్‌రావు



కూకట్‌పల్లిలో ఎన్నికల ప్రచారంలో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ


హస్మత్‌పేటలో మైనార్టీలను కలిసి కారుగుర్తుకు ఓటు వేయాలని కోరుతున్న కార్పొరేటర్ నర్సింహయాదవ్


మూసాపేటలో కారు గుర్తుకే ఓటు వేయాలని కోరుతున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సతీమణి లక్ష్మిబాయి, తూము శ్రావణ్‌కుమార్ తదితరులు


ఎమ్మెల్యే కృష్ణారావుకు మా ఓటు అని తీర్మానం చేసిన చిత్తారమ్మనగర్ డబుల్ బెడ్‌రూం ఇండ్ల లబ్ధిదారులు


బాలానగర్ దిల్‌కుశ్‌నగర్‌లో మైనార్టీల సమావేశంలో కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి


ఫతేనగర్ శోభనకాలనీ అరబ్‌షా బాబా దర్గా వద్ద మైనార్టీలను కలిసి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరుతున్న కార్పొరేటర్ సతీశ్‌గౌడ్